# శ్రీ షిరిడీ సాయినాథాష్టకం

సిద్ధస్వరూపక మంగళరూపక  సంచితపాప సుదూరకృతే
దుఃఖవినాశక  దురితవిమోచక అమృతహస్త సుపాలనుతే
కారణజన్మక  కాలజ్ఞానక    మానుషరూపక దేవసుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ‖ 1

అద్భుతజీవిత మహిమప్రదర్శిత ఆర్తసురక్షిత పూజయుతే
దుర్భరక్షోభణ క్షామనివారణ దుర్మతినాశన సర్వగతే
చతుర్భుజరూప చరణప్రవాహ నదీజలసార పావనుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ‖ 2

పండితపామర సోధకసాధక ఆశ్రితభక్త సురక్షణుతే
కుండలినీజిత కర్మఫలప్రద మార్గప్రదర్శక జీవనుతే
పండరిరూపక నృత్యకళాత్మక వేణూలోలక గానకృతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ‖ 3

గజముఖ విష్ణు భవహరజిష్ణు రవిసుతపూజన నిత్యకృతే
నిజముఖ పూర్ణ విశిష్టరూప   శిష్టదుర్లభ గుహ్యామతే
అర్చితభక్త సంశయహరణైర్  వివిధరూప ప్రదర్శనుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ‖ 4

గురుగురు నిర్గుణ సద్గుణభాసిత భాషణభూషణ భూరికృతే
సద్గురు బిరుద పదార్చిత పూజిత ఆశ్రితపోషక ఆత్మనుతే
సద్గతి సన్మతి సంస్కృతి సన్నుతి జీవన్ముక్తి ప్రసాదయుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ‖ 5

దత్తస్వరూపక ధార్మికయోగక కార్యాకారణ కాలయుతే
చిత్తవికల్పక  కార్మికయాగక విశ్వకల్యాణ హంసయుతే
ఉత్తమపూజక నిర్మలభోగక భక్తజనఋణ పూర్ణనుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ॥ 6

ద్వారకమాయీ పావనదాయీ శాంతిప్రదాయీ నామధృతే
ధారావాహిత  యోగోపాసిత  శ్రితజనపోషిత సాయినుతే
కరఓంకారీ  మతసంస్కారీ  శ్రద్ధసబూరీ భావనుతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ॥ 7

నిరవధికాగ్నీ నిజముఖవిఘ్నీ శుభసర్వజ్ఞీ యజ్ఞకృతే
నిత్యాన్నాలయ నిత్యనివృత్తయ నిత్యశోభిత నీరాజనుతే
భక్తిప్రబోధక ముక్తిప్రదాయక యుక్తిప్రయోగక వేదశృతే
జయజయహే షిరిడీపురవాసిత లోకసువందిత లోకపతే ॥ 8

ఓం సాయిరాం ॥

రచన: సమర్ధ సద్గురు శ్రీ సాయిబాబా ---- కలం: ప్రసాదు నిమ్మగడ్డ ---- సెప్టెంబరు **19, 2001**